TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను.
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 50 | గురువారం, 03 అక్టోబర్, 2024 | పేజీలు 05 | వెల రూ: 04/-

## సమిష్టి కృషి వల్లే స్వచ్ఛ భారత్ సాధ్యం



న్యూఢిల్లీ: సమిష్టి కృషి వల్లే స్వచ్ఛ భారత్ సాధ్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ 2.0 కార్యక్రమం, నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా, గోబర్ధన్ యోజన వంటి పలు కీలక కార్యక్రమాలకు ప్రధాని మోదీ ప్రారంభించారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ మిషన్ అనేది ప్రజల ఉద్యమంగా మారిందన్నారు. గాంధీజీ స్వచ్ఛభారత్ కలను సాకారం చేస్తామని చెప్పారు. మిషన్ అమృత్ కింద దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో నీరు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుకు తోడ్పాటునందించేందుకు రూ. 10,000 కోట్లతో సీవరేజ్ ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. సేవా పక్వాడా కార్యక్రమంలో 28 కోట్ల మంది పాల్గొన్నారుని తెలిపారు. స్వచ్ఛభారత్‌కు కృషిచేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 25 లక్షలు విరాళం అందజేసిన CMR టెక్స్టైల్స్ & జ్యువెలర్స్ ప్రయివేట్ లిమిటెడ్..జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని కలిసి చెక్ ను అందజేసిన CMR యాజమాన్యం.



మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాస్త్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులు.

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

- తోషిబా పరిశ్రమ సందర్శన, పెట్టుబడులకు, ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం
- ఇకపై ఆర్టీసీ లో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే !
- ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు
- జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి



జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం మరియు పరిశ్రమల సందర్శన, ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు ఆయన టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్ మరియు ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు ఆయనతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ శ్రీ ఎన్.బలరామ్, భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ శ్రీమతి దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి శ్రీ హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, శ్రీ కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు. ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా, సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ, ఫ్యూయల్ సెల్ ,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ, శక్తివంతమైన జనరేటర్లు, జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని, అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు, విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు, విద్యుత్ వాహనాల బ్యాటరీలు, సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని ఆయన సూచించారు. తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని, ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని, లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్, థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు, జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు."తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని, ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.అనంతరం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది. అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని, పరిశ్రమల్ని సందర్శించనున్నారు.ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి ఆయన బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు. 700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని, ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు శ్రీ భట్టి పేర్కొన్నారు.

## గాంధీ భవన్ ఎదుట 317 జీవో బాధితుల నిరసన

హైదరాబాద్ అక్టోబర్ 2: హైదరాబాద్‌లోని గాంధీ భవన్ ఎదుట 317 జీవో బాధితులు నిరసన చేపట్టారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన బాధితులు జీవో 317కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనిపై కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని, స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తాము అధికారంలోకి వస్తే జీవో 317 సమస్యను పరిష్కరిస్తామని, దాన్ని రద్దు చేస్తామని నిరుడు అక్టోబర్ 2న పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన 317 జీవోపై మంత్రి వర్గ సంఘం కూడా ఏర్పాటు చేశారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కూడిన సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయి పూర్తి వివరాలను సేకరించింది. పలుమార్లు సబ్‌కమిటీ భేటీలు నిర్వహించినా ఇంతవరకు ఏదీ తేల్చలేదు. ఈ కాలయాపనను జీర్ణించుకోలేకపోతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళనబాట పట్టేందుకే సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఉద్యోగులంతా జేఏసీగా ఏర్పడి గాంధీ భవన్ ఎదుట నిరసన చేపట్టారు.

## స్వచ్ఛ భారత్ దివస్ ను జరుపుకున్న దక్షిణ మధ్య రైల్వే

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ కాచిగూడ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు . స్వచ్ఛత పఖ్వాడా ప్రచార కార్యక్రమాన్ని 01 అక్టోబర్ నుండి 15 అక్టోబర్, 2024 వరకు నిర్వహిస్తున్న దక్షిణ మధ్య రైల్వే 'స్వచ్ఛత పఖ్వాడా'ప్రచారాన్ని 2024 అక్టోబర్ 01 నుండి 15 వరకు 'స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత' అనే నేపథ్యంపై పాటిస్తున్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈరోజు అనగా అక్టోబర్ 2, 2024 న స్వచ్ఛ భారత్ దివస్‌ను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ ఈరోజున కాచిగూడ రైల్వే స్టేషన్‌లో అధికారులు, సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగర్వాల్‌బీ ప్రిన్సిపల్





చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ మధుసూదన్ రావుబీ ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ జి.ఆర్.ఎస్. రావుబీ ఆర్.ఎస్.పి. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ ప్రదీప్ కుమార్‌బీ హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ లోకేష్ విష్ణోయ్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జరిగిన శ్రమదాన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ తో పాటు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ అధికారులతో కలిసి కాచిగూడ రైల్వేస్టేషన్‌లోని స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ సంధర్భంగా స్టేషన్‌లో జనరల్ మేనేజర్ 35 మంది సఫాయి మిత్రలను సత్కరించారు మరియు జోన్‌లో నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. స్టేషన్‌లో రైల్వే ఉద్యోగులు పరిశుభ్రత అంశంపై వీధి నాటకం ప్రదర్శనను ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు మరియు స్వచ్ఛత అనే అంశంపై సంప్రదాయ నృత్య%శీ% ప్రదర్శించారు.ఈ సందర్భంగా శ్రీ అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. స్వచ్ఛత అనేది కేవలం ఒకరోజు మాత్రమే కాకుండా ఏడాది పొడవునా ప్రతిరోజు పాటించాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. రైళ్లు, స్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ దిశగా అధికారులు మరియు సిబ్బంది స్వచ్ఛతా ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని మరియు వారి కుటుంబ సభ్యులు మరియు పొరుగువారిని కూడా స్వచ్ఛ భారత్ మిషన్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలని జనరల్ మేనేజర్ సూచించారు. స్వచ్ఛ భారత్ దివస్ వేడుక కార్యక్రమ నిర్వహణలో హైదరాబాద్ డివిజన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.దక్షిణ మధ్య రైల్వే స్వచ్ఛతా పఖ్వాడా సందర్భంగా, స్టేషన్లు, రైళ్లు, ట్రాక్‌లు, కాలనీలు, కార్యాలయ ఆవరణలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు మొదలైన వాటిపై ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్‌లు మరియు స్వచ్ఛత డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. రైల్వే వాటాదారుల భాగసామ్యంతో స్టేషన్లు, కార్యాలయాలు, వర్క్‌షాప్‌లు, మెయింటెనెన్స్ డిపోలు, ఆసుపత్రులు/ఆరోగ్య కేంద్రాలు, కాలనీలు మరియు రైళ్లలో పరిశుభ్రతపై స్పష్టమైన ప్రభావాన్ని చూపే దిశగా నిజమైన స్ఫూర్తితో కార్యకలాపాలు చేపట్టబడతాయి. స్వచ్ఛత హి సేవా ప్రచారం ప్రజలలో, రైలు వినియోగదారులలో మరియు రైల్వే సోదరులలో 'స్వచ్ఛ రైల్ స్వచ్ఛ భారత్' మిషన్ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మంచి పరిశుభ్రత అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన అవగాహన ప్రచారా కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి

## 2050 నాటికి మూడు ప్రపంచ అగ్ర రాజ్యాలు

- వాటిలో భారత్ ఒకటి
- 'సంక్లిష్టంగా ప్రపంచ వ్యవస్థ'
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్



లండన్ : 2050 నాటికి భారత్, యునైటెడ్ స్టేట్స్ (యుఎస్), చైనా ఆధిపత్యం వహించే అగ్ర రాజ్యాలుగా అవతరిస్తాయని, దీనితో 'సంక్లిష్ట ప్రపంచ వ్యవస్థ' నెలకొంటుందని, ఆ వ్యవస్థలో వ్యవహరించేందుకు ప్రపంచ నేతలు సిద్ధం కావాలని యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె) మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ సూచించారు. 71 ఏళ్ల బ్లెయిర్ 'ది స్ట్రెయిట్స్ టైమ్స్'కు ఇంటర్వ్యూ ఇస్తూ, ఆ మూడు దేశాలతో రూపుదిద్దుకునే బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థకు దేశాలు అలవాటు పడవలసిన అవసరం ఉంటుందని అన్నారు. 'ప్రపంచంలో మీ దేశం ఏ వైపు ఉండాలో మీరు నిర్ణయించుకోవలసి ఉంటుంది. ఎందుకంటే అది బహుళ ధ్రువ ప్రపంచం కాబోతున్నది' అని ఆయన సూచించారు. 'ఈ శతాబ్దం మధ్యభాగానికి మూడు అగ్ర రాజ్యాలు అమెరికా, చైనా, బహుశా భారత్ ఉంటాయి' అని ఆయన పేర్కొన్నారు.తాను పదవిలో ఉన్న సమయంలో యుఎస్ ఆధిపత్యం ఉన్న అగ్ర రాజ్యం అని, అప్పటి కన్నా ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మరింత సంక్లిష్టంగా మారిందని 1997 నుంచి 2007 వరకు బ్రిటిష్ ప్రధానిగా ఉన్న బ్లెయిర్ చెప్పారు. చైనా, భారత్ ఉత్థానం భౌగోళిక రాజకీయాలను తిరిగి రూపుదిద్దుతున్నాయని, కూటములను, దౌత్యపరమైన వ్యూహాలని తిరిగి మదింపు వేయవలసిన అవసరం కనిపిస్తున్నదని ఆయన చెప్పారు. ఒకింత సమాన స్థాయిలో ఆ మూడు అగ్ర రాజ్యాలతో మీరు చర్చలు జరపడానికి వీలుగా బలమైన కూటములను నిర్మించుకోవలసి ఉంటుంది' అని బ్లెయిర్ అన్నారు, మధ్య ప్రాచ్యంలో, ముఖ్యంగా ఇజ్రాయెల్, హెజ్బొల్లా తీవ్రవాదుల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, విస్తృత సంఘర్షణ ముప్పు గురించి కూడా బ్లెయిర్ మాట్లాడారు. 'అది చాల ప్రమాదకర పరిస్థితి. మరింత తీవ్రంగా మారే అవకాశం ఉన్నది. ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంలో ప్రస్తుత సంఘర్షణలే అందుకు కారణం' అని బ్లెయిర్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య శాంతి నెలకొనడానికి రెండు దేశాల పరిష్కార సూత్రానికి తాను మద్దతు ఇస్తున్నానని బ్లెయిర్ పునరుద్ఘాటించారు.

## గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే




కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ గాజులరామారం డివిజన్, సుభాష్ చంద్ర బోస్ నగర్ లోని గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ప్రపంచానికి అహింస మార్గాన్ని చూపిన గొప్ప మహనీయుడని, ఆయన చూపిన సత్య మార్గంలో నడిచి, ఆ మహాత్ముడి ఆదర్శాలను ఆచరణలోకి తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం, జహంగీర్ భాయ్, బుచ్చిరెడ్డి, పద్మ, అశోక్, రవీందర్ రెడ్డి, ఎం పద్మ, రాధిక, శివ, నారాయణ, ఎం రవళి, పావని,నరేష్ రెడ్డి, రామ్మోహన్, హైమద్, రజాక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతలకోసం ఎదురుచూపులు



నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 02 : నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం రోజు న: 25-09-2024 నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామ ఎస్సీ కాలనీ కి చెందిన భార్య భర్తలు ముదిగొండ్ల సైదులు, బుజ్జమ్మ లకు హాలియా లోనీ మిర్యాలగూడ రోడ్డు నందు ఫేమస్ బేకరీ ఎదురుగా యాక్సిడెంట్ జరిగింది.భర్త కు కాలు విరగగా భార్య బుజ్జమ్మ హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ప్రాణపాయ స్థితిలో ఉన్నది.వీరు నిరుపేద కుటుంబానికి చెందినవారు.నిమ్స్ హాస్పిటల్లో వారు 8,50,000 లక్షల బిల్లు ఇప్పటి వరకు వేశారు.వారు ఇప్పటివరకు 300000 ఖర్చు చేశారు ఇంకా వారికి స్థోమత లేక దాతల సహాయం కోరడం జరిగింది. మానవతా దృక్పథంతో మనమూ తలాఒక చేయివేసి ఆపదలో ఉన్న ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకుందాం.మానవ సేవయే మాధవ సేవ సహాయం చేయవలసిన వారు గూగుల్ పే: ముదిగొండ్ల శేఖర్ 90103 01717 ఫోన్ పే: ముదిగొండ శేఖర్ 90103 01717:సహాయం చేయగలరని ప్రార్థన

## అవధూత ప్రార్థన మందిరాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : దేవి శరన్నవరాత్రి మహోత్సవాల భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజి అవధూత ప్రార్థన మందిరాన్ని ప్రారంభిచిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి , సొంటి రెడ్డి పున్న రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు,ఎన్ఎస్.యుఐ కులు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు పాల్గొన్నారు.



## అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 02 మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్,రంగారెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, ఆర్ ఐలు రామక్రిష్ణ ,వేణు, ఆర్ ఎస్ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేపీ నూతన యాక్షన్ ప్లాన్.. నేటి నుండి రంగంలోకి



హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ నేడు ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు రేపట్నుంచే తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇవాళ(బుధవారం) కిషన్ రెడ్డి పర్యటించారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.." పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం" అని హామీ ఇచ్చారు.

# గ్రామపంచాయితీకి వీధి దీపాల వితరణ

### – 10 వేల రూపాయల బల్బులను అందజేసిన బిజెపి కార్యకర్తలు




సైదాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : సైదాపూర్ మండలంలోని ఆకునూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బుధవారం గ్రామపంచాయితీకి 75 వీధి దీపాలను అందజేశారు. 2024లో జరిగిన సాధారణ ఎన్నికలలో భాగంగా ఆకునూరు గ్రామంలోని బూత్ నెంబర్ 188 లో పోలైన 80 శాతం ఓట్లలో 50 శాతం పైగా ఓట్లు బిజెపికి రావడంతో ఎన్నికల ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించిన విధంగా బూత్ కార్యకర్తల కు బహుమతిగా 10000/- రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. అయితే ఆ ప్రోత్సాహకాన్ని గ్రామంలోని బిజెపి కార్యకర్తలు గ్రామాభివృద్ధి కోసం ఖర్చు చేయాలన్న సదుద్దేశంతో గ్రామపంచాయతీకి వీధి దీపాల కోసం 15 వాట్స్ విద్యుత్ బల్బులను గ్రామపంచాయతి ఇంచార్జి కార్యదర్శి కొండల్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలను పలువురు గ్రామస్థులు అభినందించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ ముత్యాల రమణారెడ్డి, బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, బూత్ అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఈదుల కంటి శశిధర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు బొజ్జ ఉప్పలయ్య, కొల్ల మధు, సీనియర్ కార్యకర్తలు గుర్రాల అశోక్ రెడ్డి, కొల్ల మోహన్ రెడ్డి, కాయిత సహదేవరెడ్డి, నాగిరెడ్డి రాజిరెడ్డి, కొల్ల లింగారెడ్డి, కొల్ల సందీప్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, గంగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో 3 రోజులు భారీ వర్షాలు



హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : తెలంగాణలో మరో 3 రోజులు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మంతో పాటు కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం ఉమ్మడి మెదక్, మహబూబ్‌నగర్‌తో పాటు వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొన్నాది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్రంలోకి కిందిస్థాయి గాలులు ప్రధానంగా పశ్చిమ, వాయువ్య దిశల నుంచి వీస్తున్నట్టు తెలిపింది.ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



మహబూబాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఎస్బిఐ ఏటిఎమ్ లో ఫిబ్రవరి 18 న అంతరాష్ట్ర దొంగల ముఠా ఏటీఎం ధ్వంసం చేసి సినీ ఫక్కీలో రూ. 28 లక్షల దొంగతనం చేసి పరారయ్యారు.జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు సీఐ రవికుమార్ వారిని పట్టుకొని బయ్యారం పోలీస్ స్టేషన్ కు తీసుకవచ్చినట్లు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ%ౌ% రాజస్థాన్ రాష్ట్రం జోద్ పూర్ జిల్లా పలోడి ప్రాంతానికి చెందిన అబ్దుల్ గని మరికొంత మందితో కలిసి కారులో వచ్చి గ్యాస్ కట్టర్ తో కేవలం గంట20నిమిషాలలో వ్యవధిలో ఏటీఎం దొంగతనం ఎలా చేశారో%ౌ% ఏటీఎమ్ మిషన్ నుండి నగదు దొంగలించిన విధానాన్ని వివరించారు. ఇతనిపై రాష్ట్రంలో పలు ఏటిఎమ్ దొంగతనం కేసులు, పలు పోలీసు స్టేషన్ లలో చీటింగ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఇతనిపై ఏ1 నిందితునిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంతరాష్ట్ర ఏటిఎమ్ దొంగలు పట్టుకున్న ఎస్ఐ తిరుపతి, ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్ రాంనాద్ కేకన్ , డీఎస్పీ తిరుపతిరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జీనత్ కుమార్, పోలీసు సిబ్బంది, అనిల్, రంజిత్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ ట్రోలింగ్‌పై జగ్గారెడ్డి స్పందన



హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించపరుస్తూ ట్రోల్ చేయడంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు ట్రోలింగ్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌కు దండలు వేసిన ఆడవాళ్లను అలాగే చూస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కొత్త సంస్కృతికి తెర తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొండ సురేఖకి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఆమె తప్పు లేదన్నారు. క్షమాపణ చెప్పాల్సిందే.... "కొండా సురేఖ విషయంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది. బీఆర్ఎస్.. సోషల్ మీడియాని కంట్రోల్ చేయకపోవడం తప్పు. పుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారు. అసలే మంత్రి ఫైర్ బ్రాండ్.. ముట్టుకోకుంటే ఏం అనదు. తెలిసి కూడా ఎందుకు ఆమె జోలికి ఎందుకెళ్లారు. బీఆర్ఎస్‌కు కొంచం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరం. ఆ పార్టీ వాళ్ళు పదేళ్లు రాజభోగాలు అనుభవించారు కదా. ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్ అని అన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### – జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 02 : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.




## ఊర్లకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు వహించాలి.




మెట్ పల్లి ( మన వెలుగు ) అక్టోబర్ 02 : మెట్ పల్లి సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు దసరా సెలవుల పండగ సందర్భంగా తమ సొంత ఊళ్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం విలేఖర్లతో మాట్లాడుతూ దసరా, దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలు సొంత ఊళ్లకు, బందువుల ఇండ్లకు వెళ్ళేముందు తమ తమ ఇండ్లలో బంగారం,డబ్బులు ఉంచుకోకుండా బ్యాంక్ లాకర్లలో పెట్టుకొని జాగ్రత పడాలని, తమ ఇండ్లను గమనించమని పక్కింటి వారికి తెలుపాలని, కాలనిలో లేదా గ్రామాల్లో కొత్తగా అనుమానంగా ఎవరైనా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు 100 డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత వహిస్తేనే చోరీలను నియంత్రించ వచ్చున్నారు.

## రంగంలోకి నటి హేమ.. మంత్రి కొండా సురేఖకు కౌంటర్

హైదరాబాద్ ( మన వెలుగు ) అక్టోబర్ 02 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమలోని మహిళలకు కూడా గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. భగ్గుమన్న హీరో నాగార్జున...కాగా మంత్రి కొండా సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున అభ్యంతరం వ్యక్తం చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. " రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను" అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు..





# ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్ విలీనం

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్ విలీన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. పౌర విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఈ విషయాన్ని మంగళవారం వెల్లడించింది. అక్టోబర్ 1 నుంచి ఏఐఎక్స్ కనెక్ట్ కింద నమోదైన విమానాలన్నీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పేరుతో నడవనున్నాయి. విలీనం అనంతరం కార్యకలాపాలను పరిశీలిస్తామని డీజీసీఏ తెలిపింది.ఎయిరిండియా-విస్తారా విలీన ప్రక్రియ జరుగుతోందని డీజీసీఏ తెలిపింది. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా, ఏఐఎక్స్ కనెక్ట్.. ఈ నాలుగు టాటా గ్రూపునకు చెందిన విమాన సంస్థలే. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో ఏఐఎక్స్ కనెక్ట్‌ను.. ఎయిరిండియాలో విస్తారాను విలీనం చేయాలని టాటా గ్రూప్ నిర్ణయించింది. ప్రస్తుతం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్‌లు రోజువారీగా సుమారు 400 విమాన సర్వీసులు నడుపుతున్నాయి. విలీన సంస్థలో సుమారు 6,000 మంది ఉద్యోగులు ఉంటారు. ఇక ఎయిరిండియాలో విస్తారా విలీన ప్రక్రియ నవంబర్ నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ విలీన ప్రక్రియతో దేశంలో పెరుగుతున్న విమాన ప్రయాణ డిమాండ్‌ను కొంత మేర తగ్గించగలదు. నవంబర్ 12 లోపు విస్తారా కూడా ఎయిరిండియాలో విలీనం అయ్యే ఛాన్సుంది. ఈ ప్రక్రియ కూడా పూర్తైతే మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రక్రియ పూర్త అవ్వడానికి డీజీసీఏతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఎయిరిండియా ఛైర్మన్ తెలిపారు. 2022లో టాటా గ్రూప్ ఎయిరిండియాను స్వాధీనం చేసుకుంది. అప్పటి నుంచి ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

# రాయల్ ఎన్‌ఫీల్డ్ వినియోగదారులకు అలర్ట్..?



మన దేశంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిళ్లకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. దానిని వినియోగించడం ఓ స్టేటస్ సింబల్‌గా భావించే వారు ఉన్నారు. గతంలో బాగా ఉన్నతులే దానిని వినియోగించేవారు. ప్రస్తుతం యువతకు కలల బైక్‌గా అది మారింది. అలాంటి బ్రాండ్ ఇమేజ్ ఉన్న రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి వినియోగదారులకు షాకింగ్ అలర్ట్ వచ్చింది. 2022 నవంబర్ నుంచి మార్చి 2023 మధ్య తయారైన రాయల్ ఎన్‌ఫీల్డ్ అన్ని బైక్స్‌ను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఒక సాధారణ పరీక్షలో మోటార్ సైకిళ్లపై వెనుకవైపు, ఇరు పక్కల అమర్చిన రిఫ్లెక్టర్లలో సమస్య ఉందని గుర్తించినట్లు కంపెనీ పేర్కొంది. అవి వాటి స్టాండర్డ్‌కు తగ్గట్లుగా పని చేయడం లేదని, రిఫ్లెక్ట్ చేయలేకపోతున్నాయని వివరించింది. తద్వారా వాటిపై పడ్డ కాంతిని ప్రభావంతంగా రిఫ్లెక్ట్ చేయకపోవడంతో రైడర్లకు ప్రమాదం పొంచి ఉన్నట్లు చెప్పింది. గ్లోబల్ వైడ్‌గా 2022 నవంబర్ నుంచి మార్చి 2023 మధ్య తయారైన రాయల్ ఎన్‌ఫీల్డ్ అన్ని బైక్స్‌ను రీకాల్ చేస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. అంతేకాక ఆ వాహనాలలో రిఫ్లెక్టర్లను ఉచితంగా మార్చుతామని ప్రకటించింది. దక్షిణ కొరియా, యునైటెడ్ స్టేట్స్, కెనడాలోని కస్టమర్లతో ప్రారంభించి, భారతదేశం, యూరప్, బ్రెజిల్, లాటిన్ అమెరికా, యూకే వంటి ఇతర ప్రధాన మార్కెట్లను తర్వాత దశల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నట్లు పేర్కొంది. మోటార్ సైకిల్ తయారీదారు రిఫ్లెక్టర్ రీప్లేస్మెంట్ అనేదిచాలా చిన్న ప్రక్రియ అని, ఒక్కో మోటార్ సైకిల్కు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే పడుతుందని వివరించింది. ప్రభావిత మోటార్ సైకిళ్ల కస్టమర్లు రిఫ్లెక్టర్ రీప్లేస్మెంట్ షెడ్యూల్ చేయడానికి రాయల్ ఎన్ఫీల్డ్ సర్వీస్ టీమ్ సంప్రదించాల్సి ఉంటుంది. రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 650 యూకేలో కొత్త లుక్లో కనిపించింది. ఇప్పుడు మన దేశంలో లాంచ్ చేసేందుకు కంపెనీ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆ 650సీసీ బైక్‌లో ఏముండవచ్చో స్పష్టమైన చిత్రాన్ని అందిస్తుంది. క్లాసిక్ 350 డిజైన్ లాంగ్వేజ్ ను అనుసరించి, ఆర్ఈ క్లాసిక్ 650 మడ్‌గార్డు, వృత్తాకార హెడ్‌ల్యాంప్, విలక్షణమైన టెయిల్ లైట్‌తో సహా అనేక రెట్రో డిజైన్ ఎలిమెంట్లను కలిగి ఉంది. ఈ డిజైన్ ఫిలాసఫీ రాయల్ ఎన్‌ఫీల్డ్ వారసత్వానికి కట్టుబడి ఉంటుంది. క్లాసిక్ 650 ఇప్పటికే ఇంటర్ సెప్టర్, కాంటినెంటల్ జీటీ, సూపర్ మెటోర్ 650, షాట్రన్ 650లను కలిగి ఉంది. ఆ రాయల్ ఎన్ఫీల్డ్ 650సీసీ లైనప్లో ఈ కొత్త బైక్ కూడా చేరనుంది.

# సెబీ చీఫ్‌నకు బోర్డు దాసోహం..!

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) బోర్డు మీటింగ్‌ను మమా అనిపించారని తెలుస్తోంది. ఆ రెగ్యులేటరీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్‌పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై సెబీ బోర్డు సభ్యులు కనీసం చర్చించకుండా.. విషయాన్ని పక్కదారి పట్టించారని స్పష్టమవుతోంది. అదానీ విదేశీ సంస్థలతో మాధబి అంటకాగారని.. పలు సంస్థల నుంచి ఇప్పటికీ ఆదాయాలను పొందుతున్నారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్, ప్రతిపక్షాలు తీవ్రంగా ఆరోపించాయి. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత తొలిసారి సోమవారం జరిగిన సెబీ బోర్డు భేటీలో మాధబిపై వచ్చిన ఆరోపణలపై తీవ్రంగా చర్చించే అవకాశం ఉందని భావించగా.. అలాంటిదేమీ చర్చకే రాకపోవడం గమనార్హం. సెబీ నిబంధనలను ఉల్లంఘించి మాధబి ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆదాయాలను పొందుతున్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. అదే విధంగా సెబీ విచారణను ఎదుర్కొంటున్న ఓ కంపెనీకి చెందిన అనుబంధ సంస్థకు మాధబి దంపతులు తమ ముంబయిలోని ఆస్తిని అద్దెకు ఇచ్చారని.. దీని వల్ల పరస్పర ఆదాయాలను పొందారని ఆరోపించింది. ఆమె భర్త ధవల్ బుచ్, వారి కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీకి కార్పొరేట్‌లు పలు చెల్లింపులు చేశారని విమర్శలు చేసిన విషయం తెలిసిందే.మాధబిపై వచ్చిన పరస్పర ప్రయోజనాల ఆరోపణలపై ఎలాంటి చర్చ జరగలేదని ఇద్దరు బోర్డు సభ్యులు పేర్కొన్నారు. ఇది తమలో కొంత మందిని నిరాశకు గురి చేసిందన్నారు. మాధబిపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. దీనిపై బోర్డు చర్య తీసుకోవడానికి పరిమిత పరిధి ఉంటుందన్నారు. ఛైర్‌పర్సన్, పూర్తికాల సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమించడమే ఇందుకు కారణమన్నారు. ”ఛైర్‌పర్సన్, బోర్డు సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. ఒక సాధారణ కంపెనీ బోర్డు తరహాలో సెబీ ఉండదు. బోర్డు సభ్యులను తొలగించడం లేదా జరిమానా విధించడం సాధ్యం కాదు. మాధబి పరస్పర విరుద్ధ ప్రయోజనాల విషయంలో కూడా చర్యలు తీసుకోవడానిక సెబీ బోర్డుకు అధికారం ఉండదు. ” అని సెబీ మాజీ ఛైర్‌పర్సన్ ఒక్కరు తెలిపారు. ప్రస్తుతం సెబీకి ఛైర్‌పర్సన్‌తో కలిపి ఎనిమిది మంది బోర్డు సభ్యులు ఉన్నారు. ఇందులో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజరు సేథ్, ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ రాజేశ్వర్ రావు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ దీప్తి గౌర్ ముఖర్జీ సభ్యులుగా ఉన్నారు.



# రూ.80 వేల కోట్లు నష్టపోయిన ముఖేష్ అంబానీ



ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు భారత స్టాక్ మార్కెట్ బాగా తిరోగమనాన్ని ఎదుర్కొన్నందున గణనీయమైన క్షీణతను చవిచూసింది. సెప్టెంబర్ 30న, సెన్సెక్స్ 1,100 పాయింట్లు పడిపోయింది.ఇది రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో సహా ప్రధాన కంపెనీలను ప్రభావితం చేసింది. కంపెనీ షేర్లు బాగా పడిపోయాయి. దీని ఫలితంగా మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో సుమారు రూ.80,000 కోట్ల నష్టం వాటిల్లింది. అక్టోబర్ 1న రిలయన్స్ ఇండస్ట్రీస్ దాని షేర్ ధర 3% క్షీణతను చూసింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 3.35% తగ్గుదల నమోదైంది. ఆ తర్వాతి వారంలో పతనమైన ట్రెండ్ కొనసాగింది. షేర్లు మరో 0.89% పడిపోయి రూ.2,927కి చేరుకున్నాయి. దీంతో సోమవారం నాటికి మార్కెట్ క్యాప్ రూ.67,000 కోట్లకు పడిపోయి. మంగళవారం రూ.12,000 కోట్ల అదనపు నష్టాన్ని చవిచూసింది. గత కొన్ని రోజులుగా రిలయన్స్ షేర్ల ధరల్లో హెచ్చుతగ్గులు ఇన్వెస్టర్లలో మిశ్రమ స్పందనను సృష్టించాయి.

ఇటీవలి పతనాల కారణంగా చాలా మందికి నష్టాలు వచ్చాయి. సోమవారం ప్రారంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,000 పాయింట్లకు పైగా పడిపోవడం, నిఫ్టీ ఇండెక్స్ 300 పాయింట్లు తగ్గడంతో విస్తృత భారతీయ స్టాక్ మార్కెట్ కూడా ఒత్తిడి సంకేతాలను చూపించింది. బ్యాంకింగ్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియల్ ఎస్టేట్ వంటి కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ పదునైన క్షీణతకు ముందు, భారతీయ స్టాక్ సూచీలు లాభాలను చవిచూశాయి. మార్కెట్ వరుసగా ఆరు సెషన్ల గరిష్టాలను నమోదు చేసింది. అయితే, ఆ వారం చివరి నాటికి ప్రాఫిట్ బుకింగ్ హోల్డ్‌లో ఉన్నట్లు కనిపించింది.

ఇది ట్రేడింగ్‌లో స్వల్ప తిరోగమనానికి దారితీసింది. ఈ అస్థిరత పెట్టుబడిదారులను సవాలు చేస్తూనే ఉంది. భవిష్యత్ మార్కెట్ స్థిరత్వం గురించి ఆందోళనలను పెంచుతుంది.

# క్రెడిట్ కార్డు తీసేస్తున్నారా?




దుస్తులు కొనుగోలు చేయాలా? క్రెడిట్ కార్డ్ వాడేద్దాం. సేల్స్‌లో వస్తువులు కొనాలా ? క్రెడిట్ కార్డ్ ఉందిగా. డిజిటల్ యుగంలో ఇలా ఏది కొనాలన్నా దాదాపు అందరూ క్రెడిట్ కార్డ్‌నే వినియోగిస్తున్నారు. లాంజ్ యాక్సెస్, ఫ్యూయల్, షాపింగ్.. ఇలా ఒక్కోదానికి ఒక్కో క్రెడిట్ తీసుకోవడంతో క్రెడిట్ కార్డుల సంఖ్య పెరిగిపోతూ ఉంటుంది. తీరా ఖర్చులు పెరిగిపోతున్నాయనే కారణంతో పెద్దగా వాడుకలో లేని క్రెడిట్ కార్డ్‌లను తీసేయాలనుకుంటాం. ఒకవేళ మీరు కూడా ఇలా తగ్గించుకోవాలనుకుంటున్నారా? మరి ఇలా చేయడం లాభమా? నష్టమా? క్రెడిట్ కార్డు పరిమితిలో ఎంత శాతం క్రెడిట్‌ను వాడుకున్నామో తెలిపేదే క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో. క్రెడిట్ వినియోగంలో దీని పాత్ర కీలకం. ఎల్లప్పుడూ ఈ రేషియో 30 శాతానికి మించకూడదని నిపుణులు చెబుతుంటారు. ఒకవేళ మీరు మీ క్రెడిట్ కార్డ్‌ని క్లోజ్ చేస్తే మీ క్రెడిట్ లిమిట్ తగ్గిపోతుందనే విషయం గుర్తుంచుకోండి. దీంతో సీయూఆర్ రేషియో క్రమంగా పెరిగి అది మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపుతుంది. అదెలాగంటే.. ఉదాహరణకు.. మీ దగ్గర మూడు క్రెడిట్ కార్డ్‌లు ఉన్నాయి. క్రెడిట్ కార్డ్-1 లిమిట్ రూ. లక్ష. క్రెడిట్ కార్డ్- 2 పరిమితి రూ.2 లక్షలు. మూడో క్రెడిట్ కార్డ్ లిమిట్ రూ.3 లక్షలు ఉందనుకుందాం. అంటే మూడు కార్డులు కలిపి మీ క్రెడిట్ లిమిట్ రూ.6 లక్షలు. అందులో మీరు రూ.1.80 లక్షలు వినియోగించారనుకుందాం. అంటే మీ సీయూఆర్ 30 శాతం. ఒకవేళ మీరు వద్దనుకుని మూడో క్రెడిట్ కార్డును రద్దు చేసుకుంటే.. లిమిట్ రూ.3 లక్షలకు పడిపోతుంది. ఇప్పుడు అదే స్థాయిలో మీరు క్రెడిట్ కార్డును వినియోగిస్తే సీయూఆర్ 60 శాతానికి చేరుకుంటుంది. క్రెడిట్ హిస్టరీ కూడా క్రెడిట్ స్కోర్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒక వేళ మీ పాత క్రెడిట్ కార్డ్ హిస్టరీ మెరుగ్గా ఉంటే రుణ మంజూరు సులభం అవుతుంది. మంచి హిస్టరీ ఉన్న క్రెడిట్ కార్డ్‌ని వినియోగించడం లేదన్న ఒకే కారణంతో తీసేస్తే.. క్రెడిట్ హిస్టరీపై ప్రభావం పడుతుంది. దీనివల్ల క్రెడిట్ స్కోర్ తగ్గిపోయే అవకాశం ఉంది.

# మరింత ఈజీగా పాసివ్ ఫండ్స్.. రూల్స్ సులభతరం చేసిన సెబీ



పాసివ్ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన రూల్స్‌ను సెబీ క్రమబద్ధీకరించింది. అంతేకాకుండా క్యాపిటల్ మార్కెట్‌లో వృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో 17 సంస్కరణల శ్రేణిని సెబీ ఆమోదించింది. ఈ చర్యలు మార్కెట్ మధ్యవర్తులు, ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్ నిబంధనలు, ప్రత్యామ్నాయ పెట్టుబడులు, రుణాలు, హైబ్రిడ్ సాధనాలు, అలాగే నిఘా మరియు చట్టపరమైన విషయాలను కవర్ చేస్తాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లైట్ (ఎంఎఫ్) ఫ్రేమ్‌వర్క్?ను కూడా సెబీ ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్స్‌ను ప్రమోట్ చేసే స్పాన్సర్లు ఈ సెగ్మెంట్‌లోకి ఈజీగా ఎంటర్ అవ్వడానికి రూల్స్‌ను సులభం చేసింది. ఎంఎఫ్ ఫ్రేమ్‌వర్క్ కింద మ్యూచువల్ ఫండ్ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చే స్పాన్సర్ల నెట్‌వర్త్, లాభాలు, ట్రాక్ రికార్డ్ అర్హతను తగ్గించింది. అంతేకాకుండా ట్రస్టీల బాధ్యతలను కూడా సులభతరం చేసింది. పాసివ్ స్కీమ్స్‌కు సంబంధించి డిస్‌క్లోజర్, అప్రూవల్ ప్రాసెస్ అబ్లిగేషన్స్‌ను తగ్గించింది. పారదర్శక మార్కెట్ వాతావరణాన్ని పెంపొందించడానికి సెబీ ఈ నిర్ణయాలు తీసుకుంది.

# సెప్టెంబర్‌లో భారీ పెరిగిన జీఎస్టీ వసూళ్లు




దేశంలో సెప్టెంబర్ నెలకు సంబంధించిన జీఎస్టీ వసూళ్ల వివరాలను కేంద్రం వెల్లడించింది. గతేడాది కంటే ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో భారీగానే వసూళు అయినట్లు తెలిపింది. దాదాపు 6.5 శాతం వసూళు పెరిగాయి. రూ.1.73 లక్షల కోట్లు జీఎస్టీ వసూళు నమోదైనట్లు స్పష్టం చేసింది. గతేడాది సెప్టెంబర్ నెలలో జీఎస్టీ రూపంలో రూ.1.62 లక్షల కోట్లు ప్రభుత్వం వసూలు చేసింది. ఈ ఏడాది మాత్రం రూ.1.73 లక్షల కోట్లకు చేరుకుంది. అంటే 6.5 శాతం పెరిగింది. అక్టోబర్ 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. భారతదేశ వస్తు సేవల పన్ను వసూళ్లు.. ఆగస్టు మాసంలో రూ. 1.75 లక్షల కోట్లు వసూళ్లు అయ్యాయి. దానితో పోలిస్తే సెప్టెంబర్‌లో రూ. 1.73 లక్షల కోట్లకు తగ్గాయి. సెప్టెంబర్ 2023లో జీఎస్టీ ఆదాయంలో దేశం రూ. 1.62 లక్షల కోట్లు వసూలు చేసింది. 2024, సెప్టెంబర్‌లో జీఎస్టీ వృద్ధి వేగం 6.5 శాతంగా ఉంది. వసూళ్లలో సింగిల్ డిజిట్ పెరుగుదల మరియు 39 నెలల్లో కనిష్ట వృద్ధి రేటు ఇది రెండవ నెల. జూన్‌లో స్థూల జీఎస్‌టీ వసూళ్లు 7.7 శాతం పెరిగాయి. ఎఫ్‌వై25 మొదటి త్రైమాసికంలో రూ.1.86 లక్షల కోట్లతో పోలిస్తే రెండో త్రైమాసికంలో సగటు జీఎస్‌టీ వసూళ్ల వేగం నెలవారీ రూ.1.77 లక్షల కోట్లకు తగ్గింది. కానీ సెప్టెంబరు నెలవారీ రూ. 1.7 లక్షల కోట్లకు పైగా వసూళ్లను సాధించి వరుసగా ఏడో నెలలో నిలిచింది.



# గాంధీ, లాల్ బహదూర్లకు మోడీ నివాళి

న్యూఢిల్లీ : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రసిద్ధ వ్యక్తి అయిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'గౌరవనీయులైన బాపు జీవితం మరియు సత్యం, సామరస్యం మరియు సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని' పోస్ట్‌లో మోదీ పేర్కొన్నారు. జాతిపితగా కీర్తించబడిన మహాత్మా గాంధీ సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని తెలిపారు. ఈ సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని తరాల రాజకీయ నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించాయని పేర్కొన్నారు. భారతదేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు కూడా ప్రధాని మోదీ నివాళులర్పించారు.

"తన జీవితాన్ని దేశ సైనికులు, రైతులు మరియు కీర్తి కోసం అంకితం చేశారు" అని పిఎం మోడీ శాస్త్రి గురించి చెప్పారు. "జై జవాన్, జై కిసాన్" అని లాల్ బహదూర్ శాస్త్రి నినదించారని పేర్కొన్నారు. అతని సరళత, నిజాయితీ అతనికి విస్తృత గౌరవాన్ని సంపాదించిపెట్టాయని మోడీ పేర్కొన్నారు.

# మాతో ఘర్షణలకు దిగొద్దు..

## ఇజ్రాయెల్ కు హెచ్చరికలు జారీ చేసిన ఇరాన్



ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులకు పాల్పడింది. మిస్సైల్స్ వర్షం కురిపించింది. దాదాపు 200 వరకు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకునేందుకు ప్రయత్నించింది. కాగా.. ఈ ఉద్రిక్తతల మధ్య ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఇజ్రాయెల్‌కు కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌తో యుద్ధానికి వ్యతిరేకంగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రజలు నెతన్యాహుకి తెలియజేయాలని అన్నారు. 'ఇరాన్ ప్రయోజనాలు, పౌరుల రక్షణలో భాగంగానే దాడులు ప్రారంభించాం. ఇరాన్ యుద్ధానికి పాల్పడే దేశం కాదని నెతన్యాహుకు తెలియజేయండి. మీరు చూసిందంతా ఒకవైపు మాత్రమే. ఇరాన్‌తో ఘర్షణలకు దిగొద్దు' అని మసూద్ పెజెష్కియాన్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హెచ్చరించారు. అంతేకాకుండా, ఇజ్రాయెల్‌పై తమ దాడి ముగిసిందని ఇరాన్ వెల్లడించింది. 'ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడకుంటే మా చర్య ముగిసినట్లే. ఒకవేళ ఇజ్రాయెల్ తిరిగి దాడులు ప్రారంభిస్తే మా రియాక్షన్ మరింత తీవ్రంగా, శక్తిమంతంగా ఉంటుంది.' అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చి ఎక్స్‌లో వెల్లడించారు. ఇకపోతే, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి భద్రతామండలి బుధవారం సమావేశం నిర్వహించనుంది. ఈసందర్భంగా తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేస్తున్న దాడులు అసమర్థమైనవని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మండిపడ్డారు. అదేవిధంగా ఇరాన్‌కు వ్యతిరేకంగా తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు యూఎస్ వెనకాడబోదని ఇజ్రాయెల్‌కు తమ మద్దతుని ప్రకటించారు. ఇరాన్ క్షిపణుల దాడులను విజయవంతంగా ఎదుర్కొంటున్నామని ఇజ్రాయెల్ సైన్యం బుధవారం తెలిపింది. అలాగే దాడులకు ప్రతీకార చర్యలు తప్పవని ప్రకటించింది.

# ఇజ్రాయెల్‌లోని భారతీయులకు కేంద్రం అడ్వైజరీ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. హెజ్ బొల్లా, హమాస్ అగ్రనేతలను చంపిన ఇజ్రాయెల్ పై ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. ఇరాన్ ఇజ్రాయెల్ పై 200కు పైగా క్షిపణులను ప్రయోగించింది. ఇరాన్ దాడి చేస్తుందని అమెరికా అంతకుముందే అలర్ట్ చేసింది. ఈ హెచ్చరికల దృష్ట్యా ఇజ్రాయెల్ లోని భఆరతీయులకు కేంద్రం అడ్వైజరీ జారీ చేసింది. దృష్టిలో ఉంచుకుని, ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులకు భారతదేశం ఒక అడ్వైజరీ జారీ చేసింది. ముందుజాగ్రత్తగా అక్కడ నివసిస్తున్న భారతీయులను సురక్షిత ప్రదేశాలలో ఉండాలని ఇండియన్ ఎంబసీ కోరింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం టచ్‌లో ఉందని.. యుద్ధ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని భారత్ తెలిపింది. భారత్ హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఇకపోతే, ఇజ్రాయెల్‌లో 32 వేల మంది భారతీయులు నివసిస్తున్నారు. ఇరాన్ క్షిపణి దాడికి ముందు పౌరులందరూ బాంబు షెల్టర్లకు వెళ్లినట్లు సమాచారం. ఇరాన్ దాడులకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ కు అమెరికా మద్దతు ప్రకటించింది. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకున్న క్షిపణులను కూల్చివేయడంలో సహాయం చేయాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ యూఎస్ మిలిటరీని ఆదేశించారు. మరోవైపు, ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా, ప్రపంచంలో ఉగ్రవాదం, యుద్ధానికి చోటు లేదని మోడీ నొక్కి చెప్పారు. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇరాన్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరాన్ పాలకుడిపై విమర్శలు చేశారు. ఇరాన్ పాలన చేయడం ద్వారా ఈ ప్రాంతమంతా యుద్ధం వైపు నెట్టే ప్రయత్నం జరుగుతోంది. ఇరాన్ పాలకుడి ప్రాథమిక లక్ష్యం ప్రజల సంక్షేమం కాదు, లెబనాన్, గాజా ప్రాంతంలో.. దానితో డబ్బును వృథా చేయడమని అన్నారు.

# ఇరాన్‌పై నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు..



ఇజ్రాయెల్ పై ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడటంతో ప్రపంచం ఉలిక్కిపడింది. సుమారు 200 మిస్సైళ్లతో దాడికి పాల్పడిన ఇరాన్.. ఈరోజు ఉదయం దాడిని ఆపివేసినట్లు ప్రకటించింది. ఇజ్రాయెల్ తో యుద్ధానికి తాము వ్యతిరేకమన్న విషయాన్ని నెతన్యాహుకి తెలియజేయాలని ఇరాన్ అధ్యక్షుడు మసూజ్ పెజెష్కియాన్ వేదికగా ఆ దేశ ప్రజలను కోరారు. తమ దేశ ప్రయోజనాలు, పౌరుల రక్షణ కోసమే ఈ దాడులు చేశామని, ఇది తమలో ఒక కోణం మాత్రమేనని చెప్పారు. ఇజ్రాయెల్ తమతో ప్రతీకారచర్యకు పాల్పడకపోతే .. దాడులు ముగిసినట్లేనని, తిరిగి దాడి చేస్తేమాత్రం దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చి హెచ్చరించారు. ఇజ్రాయెల్ కు ఏ దేశం మద్దతిచ్చినా.. ఆ దేశాలపై ఇరాన్ ఆర్మీదళాల దాడులు తప్పవన్నారు. తమ దేశంపై ఇరాన్ మిస్సైళ్లతో విరుచుకుపడటంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. ఇరాన్ చాలా పెద్ద పొరపాటు చేసిందని, ఇందుకు భారీ మూల్యాన్ని చెల్లించుకోకతప్పదన్నారు. జెరూసలెంలో జరిగిన అధికారుల కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ఆయన.. ఇరాన్ దాడిపై తీవ్రంగా మండిపడ్డారు. తమవద్ద ఉన్న అత్యాధునిక డిఫెన్స్ సిస్టమ్ తోనే ఇరాన్ మిస్సైళ్లను సమర్థవంతంగా ఎదుర్కోగలిగామని నెతన్యాహు తెలిపారు. ఇరాన్ మిస్సైళ్ల దాడి విఫలమైందని పేర్కొన్నారు. తమకు అండగా నిలిచిన అగ్రరాజ్యం అమెరికాకు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఇరాన్ మిస్సైల్స్ దాడిపై ఐక్యరాజ్యసమితి అప్రమత్తమైంది. ఐరాస భద్రతా మండలి నేడు అత్యవసర సమావేశం నిర్వహించనుంది. తక్షణమే కాల్పులను విరమించాలని పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్ పై ఇరాన్ మిస్సైళ్ల దాడి, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణంపై చర్చించనుంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ మిస్సైళ్ల దాడిపై జో బైడెన్, కమలాహారిస్ స్పందించారు. అక్కడి పరిస్థితిని సమీక్షించిన వారు.. అమెరికా ఇజ్రాయెల్ కు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మిస్సైళ్ల దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని అమెరికా ఆర్మీకి జో బైడెన్, కమలా హారిస్ ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్ మిస్సైళ్లను మధ్యలోనే కూల్చేందుకు ఇజ్రాయెల్ కు సహకరించాలని ఆర్మీకి సూచించారు.

# పర్యావరణ కార్యకర్తలపై పోలీసు జులుం



న్యూఢిల్లీ : పర్యావరణ కార్యకర్తలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కన్నెర్ర చేసింది. 'క్లయిమేట్ మార్చ్' చేపట్టేందుకు రాజధాని న్యూఢిల్లీ వైపు తరలి వస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, మరో 150 మందిని పోలీసులు ఢిల్లీ సరిహద్దుల వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. క్లయిమేట్ మార్చ్ నేపథ్యంలో వేరువేరు కారణాలను సాకుగా చూపుతూ రాజధానిలో పలు ప్రాంతాల్లో ఈ నెల 5వరకు నిషేధాజ్ఞలు విధిస్తూ పోలీసులు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నాయంటూనే వాంగ్‌చుక్, ఇతరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత సెప్టెంబరు 1 నుంచి వాంగ్‌చుక్ నేతృత్వంలో క్లయిమేట్ మార్చ్ శాంతియుతంగా కొనసాగుతూవస్తోంది. హర్యానాలోని సింఘూ సరిహద్దు వద్ద సోమవారం రాత్రి తనను పోలీసులు నిర్బంధిస్తున్నారంటూ వాంగ్‌చుక్ సామాజిక మాధ్యమాల్లో తెలిపారు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఆయనతో పాటు 150 మందిని వేరువేరు చోట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లేహ్ లో గత నెల 1వ తేదీన వాంగ్‌చుక్ నేతృత్వంలో క్లయిమేట్ మార్చ్ ప్రారంభమైంది. అప్పటి నుండి వాంగ్‌చుక్, ఆయనతో పాటు ఉన్న 150 మంది లడఖ్ వాసులు కాలినడకన వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించారు. సముద్ర మట్టానికి 17,000 అడుగుల ఎత్తులో ఉన్న తగ్లాంగ్ పా పాస్ సహా పలు క్లిష్టతరమైన ప్రాంతాలను దాటుకుంటూ వారు గమ్యస్థానం వైపు అడుగులు వేశారు. మంగళవారం ఢిల్లీ చేరుకొని, బుధవారం గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించాలని వారు భావించారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు కింద లడఖ్‌కు రక్షణ కల్పించాలన్న తమ డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తేవడమే ఈ మార్చ్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అంతేకాదు%ా%హిమాలయాలలో వాతావరణ మార్పుల కారణంగా తలెత్తుతున్న సమస్యలను భారతీయులతో పాటు ప్రపంచానికి అంతటికీ తెలియజేయాలన్నది కూడా వారి ఉద్దేశం.

# 'భూ కుంభకోణం'.

## భూములు వెనక్కి తీసుకునేందుకు అంగీకరించిన 'ముడా

బెంగళూరు: 'భూ కుంభకోణం' వ్యవహారం కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశమవుతున్న వేళ మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి చేసిన ప్రకటన మేరకు ఆ భూముల్ని తిరిగి తీసుకునేందుకు అంగీకరించింది. ఈ కుంభకోణం సీఎం సిద్ధరామయ్యకు తలనొప్పిగా మారడంతో ఆ భూముల్ని వెనక్కి ఇచ్చేస్తామని ఆయన సతీమణి పార్వతి సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అవినీతి మరకలేని తన భర్త రాజకీయ జీవితానికి ముప్పు తెస్తున్న 'ముడా'కు చెందిన 14 ప్లాట్లు తిరిగి అదే సంస్థకు ఇచ్చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. "మా అన్నయ్య పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ప్లాట్లు ఇంత రాద్ధాంతం చేస్తాయని ఊహించలేదు. నా భర్త గౌరవం, ఘనతకు మించి ఈ ఆస్తులు పెద్దవి కావు. ఇన్నేళ్లు ఆయన అధికారం నుంచి ఏమీ ఆశించని మాకు ఈ ఆస్తులు తృణప్రాయం. అందుకే ఈ స్థలాలను తిరిగి ముడాకు అప్పగిస్తున్నా. ఈ విషయంలో నా భర్త అభిప్రాయం ఏమిటో తెలియదు. నా కుటుంబసభ్యులతోనూ చర్చించకుండా నాకు నేనుగా తీసుకున్న నిర్ణయమిది. ఈ ఆరోపణలు వినిపించిన రోజే ఈ నిర్ణయం తీసుకోవాలనుకున్నా. నా భర్త రాజకీయ కుట్రలో మరింత నష్టపోతున్నాడని తెలిసి ఈ నిర్ణయం తీసుకున్నా. అవసరమైతే దర్యాప్తునకు సహకరిస్తా. రాజకీయ రంగానికి దూరంగా ఉండే నాలాంటి మహిళలను వివాదాల్లోకి లాగొద్దు' అని ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ముడా అధికారులు భూములు వెనక్కి తీసుకునేందుకు అంగీకరించారు.

# ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోండి..లెబనాన్?

## పౌరులకు ఇజ్రాయెల్ హెచ్చరిక



ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య గత కొన్ని రోజులుగా భీకరమైన యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తర్వాత లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మరింత ఉధృతం చేసింది. హెజ్‌బొల్లా సభ్యులు, ఆయుధాలను అంతం చేయడమే లక్ష్యంగా దాడులను తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలోనే లెబనాన్ లోని హెజ్?బొల్లా స్థావరాలపై వరుస బాంబు దాడులతో విరుచుకపడుతోంది. ఈ తరుణంలో బోర్డర్ ఏరియాలో నివసిస్తున్న లెబనాన్ దేశ ప్రజలు తమ నివాసాలను వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఎక్స్ లో ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతం నుంచి అరవై కిలో మీటర్ల దూరంలో నివాసముంటున్న లెబనాన్ ప్రజలంతా ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని పేర్కొంది. ఈ రెండు దేశాల మధ్య దాడుల కారణంగా దాదాపు 10 లక్షల మంది లెబనాన్ పౌరులు తమ నివాసాలను ఖాళీ చేసి వెళ్లిపోయారని,ఆ దేశ చరిత్రలోనే ఇంత మంది తరలి వెళ్లడం ఇదే మొదటిసారని లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి తెలిపారు. కాగా ఆదివారం సెంట్రల్ బీరుట్ ప్రాంతంలో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో 105 మంది మరణించారని లెబనాన్ ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

# ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధంపై భారత్ ఆందోళన చెందుతోంది

ఇరాన్- ఇజ్రాయెల్‌ల మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఈనేపథ్యంలో ఇరాన్- ఇజ్రాయెల్‌ల మధ్య జరుగుతున్న ఈ ఘర్షణపై భారత్ ఆందోళన చెందుతోందని భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ పేర్కొన్నారు. వాషింగ్టన్‌లోని థింక్ తాంక్ కార్నేగీ ఎండోమెంట్ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో ఈమేరకు ఆయన వ్యాఖ్యానించారు. 'భారత్ కేవలం ఇజ్రాయెల్- ఇరాన్‌ల మధ్య యుద్ధం గురించే ఆందోళన చెందడం లేదు. లెబనాన్, హౌతీ, ఎర్ర సముద్రంలో జరిగే ఏ సంఘర్షణ విస్తృతమయ్యే అవకాశాలపైనా ఆందోళన చెందుతోంది. అక్టోబరు 7ని తీవ్రవాద దాడిగా మేము పరిగణిస్తాం. ఇజ్రాయెల్ ప్రతిస్పందించాల్సిన అవసరం ఉందని అర్థం చేసుకున్నాం. అయితే.. ఏ దేశమైనా ప్రతిస్పందించడానికి అంతర్జాతీయ మానవతా చట్టాన్ని పరిగణలోకి తీసుకోవాలి. అది ఎంతో ముఖ్యం. సంక్లిష్ట సమయంలో చర్చల ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయకూడదు. చర్చలతో ఘర్షణలను ఆపవచ్చని నేను భావిస్తున్నా' అని జై శంకర్ పేర్కొన్నారు. హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా హత్యతో పాటు ఆ ప్రాంతంపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటుంది. మంగళవారం రాత్రి దాదాపు 180 క్షిపణులతో ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఈ దాడులను ఇజ్రాయెల్ అడ్డుకునేందుకు ప్రయత్నించింది. దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని వెల్లడించింది.

# ఎన్డీటీవీ మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై సీబీఐ కేసు మూసివేత



న్యూఢిల్లీ: ఎన్డీటీవీ మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై అక్రమంగా బనాయించిన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మంగళవారం మూసివేసింది. 2009లో రుణ సెటిల్మెంట్‌లో భాగంగా ఐసీఐసీఐ బ్యాంకుకు రూ.48 కోట్ల మేర నష్టాన్ని కలిగించారంటూ వీరిద్దరిపై 2017లో నమోదైన కేసును సీబీఐకి అప్పగించారు. అప్పటి నుంచి ఏడేళ్ల పాటు దర్యాప్తు సాగించిన సీబీఐ..ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌కి వ్యతిరేకంగా ఎటువంటి సాక్ష్యాధారాలు లభించలేదని కేసును మూసివేస్తూ మంగళవారం నాడు సీబీఐ తన క్లోజర్ రిపోర్టును సమర్పించింది. క్వాంటమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు చెందిన సంజరు దత్ ఫిర్యాదు మేరకు 2017లో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రాయ్‌లకు చెందిన ఆర్ఆర్‌పిఆర్ హొల్డింగ్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ఎన్‌టిడిలో 20 శాతం వాటాను పబ్లిక్ ఓపెన్ ఆఫర్ కింద దక్కించుకోవడానికి ఇండియా బుల్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ నుంచి రూ.500 కోట్లు రుణంగా తీసుకున్నట్లు సంజరు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ రుణాన్ని చెల్లించడానికి 19 శాతం వార్షిక వడ్డీ రేటుతో ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ.375 కోట్లు ఆర్ఆర్‌పిఆర్ హొల్డింగ్స్ అప్పుగా తీసుకుందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ రుణానికి కొల్లటరల్‌గా తమ మొత్తం షేర్లను రార్పు హామీ (ప్లెడ్జ్)గా చూపెట్టారని, కానీ ఈ విషయాన్ని సెబీ కి కానీ లేదా సమాచార, ప్రసారాల మంత్రిత్వశాఖకు కానీ తెలియజేయలేదని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే 2022లో అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ దొడ్డి దారిన ఎన్డీటీవీని కైవసం చేసుకుంది. రైతుల ఆందోళనలను, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలను ఎండగడతూ కథనాలు ప్రసారం చేస్తుండటంతో ప్రణయ్ రాయ్ నేతృత్వంలోని ఎన్డీటీవీపై కేంద్రం కక్ష సాధింపులకు పాల్పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్డీటీవీ అదానీ వశమైంది. ఎన్డీటీవీని వీడి బయటకు వచ్చి ప్రత్యామ్నాయ మాధ్యమాలను ఏర్పాటు చేసిన ప్రణయ్ బృందం మోడీ సర్కార్‌పై నిర్భయంగా పోరాడుతూనే వస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపి మోడీ సర్కార్ ఎన్ని వేధింపులకు గురి చేసినా ప్రణయ్ రాయ్ బృందం లొంగలేదు. ఇన్నేళ్ల వేధింపుల తర్వాత చేసేదేమీ లేకపోవడం సీబీఐ సాక్ష్యాధారాలేవీ లేవని కేసు మూసివేసింది. ఇది ప్రణయ్ రాయ్ అనుసరించిన స్వతంత్ర పాత్రికేయ విలువలకు దక్కిన విజయం అని హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికల ఫలితాలు, రాహుల్ గాంధీపై

## పీకే ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : నాయకులు అహంకారంతో ప్రవర్తిస్తే దేశ ప్రజలు సహించరని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అన్నారు. కొత్తగా రాజకీయ పార్టీని స్థాపించేందుకు సిద్ధమైన నేపథ్యంలో.. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంపైనా పీకే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నాయకుల అహంకారాన్ని దేశ ప్రజలు సహించరు. ఎన్నికల సమయంలో కచ్చితంగా తగిన బుద్ధి చెబుతారు. అయితే.. నేను చేసిన ఈ వ్యాఖ్యలు ఏ నేతను లక్ష్యంగా చేసుకొని అంటున్నవి కాదు. ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ తిరిగి పుంజుకోవడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, ప్రతిపక్ష నేతగా రాహుల్ సమర్థంగా వ్యవహరించగలరని ఆ పార్టీ మద్దతుదారులు విశ్వసించారు. అయితే ఈ విషయంలో మరో కోణం కూడా ఉంది. ఆయనను దేశమంతా నాయకుడిగా అంగీకరించిందా?అంటే.. నేనైతే అలా అనుకోవడం లేదు" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై అడిగిన ప్రశ్నకు పీకే స్పందిస్తూ.. "ప్రధాని మోదీ పేరు కనిపిస్తే ఓట్లు పడతాయని భాజపా భావించింది. కానీ, గతంతో పోలిస్తే ఈ సారి ఎన్నికల ఫలితాల్లో కాషాయ పార్టీ మెజారిటీలో తగ్గుదల కనిపించింది. ఎన్నికల ముందు కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి రాహుల్ గాంధీ తీవ్రంగా శ్రమించారు. ఆయన నాయకత్వంపై సొంత పార్టీలో ఉన్న అనుమానాలను తొలగించారు. దీంతో కాంగ్రెస్‌ను ముందుకు తీసుకెళ్లగలరనే నమ్మకం వారిలో కలిగింది" అని పీకే వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ కొత్తగా రాజకీయ పార్టీని స్థాపించేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. పార్టీ పేరు, నాయకత్వం సహా ఇతర వివరాలను అక్టోబరు 2న ప్రకటిస్తామని వెల్లడించారు. అయితే.. పార్టీ నాయకత్వం మాత్రం తన చేతుల్లో ఉండదని తెలిపారు

# సోంపు -వాము కలిపిన నీటిని తీసుకోవడం వల్ల ఈ సమస్యలకు చెక్



సోంపు, వాము గింజల మిశ్రమాన్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తాగడం వల్ల బోలెడు లాభాలున్నాయని వివరిస్తున్నారు నిపుణులు. ఈ మూలికా సమ్మేళనాన్ని దినచర్యలో చేర్చుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సు కోసం అనేక ప్రయోజనాలను అందించవచ్చని చెప్తున్నారు. అయితే దుష్ప్రభావాలు కూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. మెరుగైన జీర్ణక్రియ : సోంపు, వాము నీటిని తాగడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి జీర్ణక్రియపై సానుకూల ప్రభావం. ఫెన్నెన్, క్యారమ్ గింజలు జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచే లక్షణాలను కలిగి ఉంటాయి. పోషకాల విచ్ఛిన్నం, శోషణను మెరుగుపరుస్తాయి. ఇది ఉబ్బరం, గ్యాస్ వంటి సాధారణ జీర్ణ సమస్యల నుంచు ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. ఫెన్నెల్ గింజలు వాటి కార్మినేటివ్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఇవి జీర్ణవ్యవస్థను ఉపశమనానికి, చిక్కుకున్న గ్యాస్‌ను బయటకు పంపడానికి సహాయపడతాయి. కాగా అజ్వైన్ గింజలు మొత్తం జీర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ మెయింటైన్ : ఈ మిశ్రమం రెగ్యులర్ వినియోగం కొలెస్ట్రాల్ తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడే, జీవక్రియను మెరుగుపరిచే సమ్మేళనాలు దీనికి కారణమని చెప్పవచ్చు. పీరియడ్ పెయిన్ నుంచి ఉపశమనం: రుతు నొప్పితో బాధపడుతున్న మహిళలు ఈ మిశ్రమం నీటితో ఉపశమనం పొందవచ్చు. ఈ గింజలలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, అనాల్జేసిక్ లక్షణాలు రుతుస్రావంతో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. ఇమ్యూనిటీ-బూస్టింగ్ ఎఫెక్ట్స్ : హెర్బల్ మిశ్రమంలో ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది, అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యానికి మద్దతు : వాము విత్తనాలు సాంప్రదాయకంగా శ్వాసకోశ ఆరోగ్యానికి మద్దతుగా ఉపయోగించబడుతున్నాయి. ఇవి ఎక్స్పెక్టరెంట్‌లుగా పనిచేస్తాయి. దగ్గు, జలుబు లక్షణాల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది

# పచ్చి అరటిపండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటే..

డెయిలీ డైట్ లో పండ్లను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదంటున్నారు వైద్యనిపుణులు. అందుకే రోజూ పండ్లను తినాలని వైద్యులు సూచిస్తుంటారు. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని బలోపేతం చేసి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. యాపిల్, ఆరెంజ్, జామ, దానిమ్మ ఇలా ఎన్నో పండ్లను తినడం ద్వారా శరీరానికి లెక్కలేనన్ని పోషకాలు అందుతాయి. అలాంటిదే మరో పండు ఉంది. దీనిని పచ్చిగా కూడా తినవచ్చు. ఇంతకీ అది ఏంటి అనుకుంటున్నారా అదే పచ్చి అరటి పండ్లు. ఈ పండు ఓ ఆరోగ్య నిధి అని చెబుతుంటారు ఆయుర్వేద వైద్యనిపుణులు. పండిన అరటిపండులో విటమిన్లు, ఐరన్, ప్రొటీన్, మెగ్నీషియం, ఫైబర్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నప్పటికీ, పచ్చి అరటి పండులో పోషకాల నిల్వలు అనేకం ఉన్నాయి. పచ్చి అరటి అనేక వ్యాధులను నివారిస్తుంది. అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడానికి కూడా పనిచేస్తుంది. పచ్చి అరటిపండు వల్ల కలిగే కొన్ని అద్భుత ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. క్యాన్సర్ నివారణ.. NCBI(ref) ప్రకారం పచ్చి అరటిపండ్లలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణ నష్టం నుండి రక్షించడానికి కూడా పని చేస్తాయి. ఆకుపచ్చ అరటిపండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్ వంటి ఇతర ఫైటోన్యూట్రియెంట్‌లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. అతిసారం..పచ్చి అరటి పండ్లు తినడం వల్ల అతిసారం నుంచి ఉ



పశమనం కలుగుతుంది. ఇది భారీ మొత్తంలో పోషకాలను కలిగి ఉంటుంది. అందుకే పచ్చి అరటి పండ్లు తినడం వల్ల వాంతులు, వికారం, అలసట మొదలైన సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

రక్తంలో షుగర్..డయాబెటిక్ రోగులు పచ్చి అరటి పండ్లను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే పెక్టిన్, రెసిస్టెంట్ స్టార్చ్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి పని చేస్తుంది. ఊబకాయం.. బరువు తగ్గడానికి, పచ్చి అరటి పండ్లు కూడా తినవచ్చు. ఇందులో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు దీన్ని ఉడికించి తినవచ్చు. దీన్ని తినడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. అతిగా తినకుండా ఉండొచ్చు. అందుకే పచ్చి అరటిపండుతో చాలా తక్కువ సమయంలో మీ పెరుగుతున్న బరువును నియంత్రించవచ్చు. మరిన్ని ప్రయోజనాలు.. పచ్చి అరటి పండ్లు తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలపడుతుంది. ఇది అనేక పొట్ట సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే, ఉడకబెట్టిన పచ్చి అరటి పండ్లు తినడం వల్ల ఈ సమస్యలన్నీ పరిష్కరించవచ్చంటున్నారు. అధిక రక్తపోటు.. పచ్చి అరటిపండులో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇందులో మంచి పరిమాణంలో ఒమేగా 3, కొవ్వు ఆమ్లాలు, ఫైబర్ కూడా ఉన్నాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుందంటున్నారు నిపుణులు.

# ఇలాంటి సమస్య ఉన్నవారు.. ఉపవాసం జోలికి పోకూడదా..?



ఉపవాసం ఒక దివ్య ఔషధం అని చెబుతూ ఉంటారు పెద్దలు. కేవలం పెద్దలు మాత్రమే కాదు డాక్టర్లు కూడా ఇదే సూచిస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఉపవాసం ఉండడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అని అంటూ ఉంటారు. ఈ మధ్య కాలంలో ఇలా ఉపవాసం ఉండే వారి సంఖ్య కూడా రోజు రోజుకు పెరిగి పోతుంది అన్న విషయం తెలిసిందే. కొంతమంది దైవభక్తితో ఉపవాస దీక్ష చేపడుతూ ఉంటే.. ఇంకొంతమంది డైటింగ్ పేరుతో ఉపవాసం ఉండడం లాంటివి చేస్తున్నారు. ఇలా డైటింగ్ కారణం గా తక్కువ ఫుడ్ తీసుకుంటూ ఉపవాసం ఉండడం చేస్తున్నారు కొంత మంది. అయితే ఉపవాసాలు చేసి ఏకంగా ఆరోగ్యానికి చేటు చేసుకుంటున్న వారు కూడా ఉన్నారు అని చెప్పాలి. అయితే ఇప్పుడు నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉపవాసం చేస్తే చేయడం అస్సలు మంచిది కాదట. కాదు కూడదు అని చేస్తే చివరికి ఎన్నో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకున్నట్లే అవుతుంది అని హెచ్చరిస్తున్నారు. లంకనం అనేది దివ్య ఔషధం అయినప్పటికీ ఇది అందరికీ వర్తించదు అంటున్నారు వైద్యులు. థైరాయిడ్ సమస్య తో బాధపడుతున్న వారు ఉపవాసానికి దూరం గా ఉండాలని హెచ్చరిస్తున్నారు. అదే సమయంలో నెలసరి సక్రమం గా రాని వారు కూడా ఉపవాసం చేయడం ఏమాత్రం మంచిది కాదట. సంతాన సాఫల్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు కూడా ఇలాంటి ఉపవాసాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు నిపుణులు. శారీరకంగా మానసికంగా బలహీనంగా ఉండే వారు. మధుమేహం ఉన్నవారు కూడా ఉపవాసాలకు ఎంత దూరం గా ఉంటే అంత మంచిది అని సూచిస్తున్నారు. ఉన్న సమస్య పరిష్కారం కోసం ఉపవాసం చేస్తే ఇక ఇలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారికి లేని సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

# ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన విషయాలు!

రోజు ప్రారంభం బాగుంటే మన రోజంతా బాగానే సాగుతుందని అంటారు. కానీ నేటి బిజీ లైఫ్‌లో మనం రోజులోని అతి ముఖ్యమైన అల్పాహారం. అయితే చాలా మంది ఉన్నట్టుండి అల్పాహారం మానేస్తారు. ఈ అలవాటు చాలా కాలంగా కొనసాగడం వల్ల శరీరంలో పోషకాల లోపం ఏర్పడుతుంది. క్రమంగా మన శరీరం వ్యాధులకు నిలయంగా మారుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల మీ శరీరానికి గ్లూకోజ్ అందుతుంది. ఇది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహిస్తుంది. అదే సమయంలో అల్పాహారం ఎక్కువ రోజులు మానేయడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. దీని కారణంగా టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల పాటు నిరంతరంగా ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల మన ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం. చిరాకు: నిపుణుల అభిప్రాయం ప్రకారం.. న్యూరోట్రాన్స్మిటర్ సెరోటోనిన్ మన మానసిక స్థితిని చాలా వరకు ప్రభావితం చేస్తుంది. ఇది మన అల్పాహారం ద్వారా ప్రభావితమవుతుంది. మనం ఒక నెలపాటు బ్రేక్‌ఫాస్ట్‌ని నిరంతరం తీసుకోకపోతే, సెరోటోనిన్ స్థాయిలు దెబ్బతింటాయి. దీని కారణంగా చిరాకు, ఆందోళన, నిరాశ లక్షణాలు కూడా పెరుగుతాయి. బరువు పెరుగుట: అల్పాహారం దాటవేయడం వల్ల బరువు తగ్గడం కంటే అనారోగ్యకరమైన బరువు పెరిగే ప్రమాదం ఉంది. అల్పాహారం లేనప్పుడు, తరచుగా మధ్యాహ్న భోజనంలో ఎక్కువగా తింటాము. ఇది బరువు పెరగడానికి కారణం కావచ్చు. మెటబాలిక్ సిండ్రోమ్: అల్పాహారం తీసుకోకపోవడం మెటబాలిక్ సిండ్రోమ్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, టైప్ 2 డయాబెటిస్



ప్రమాదాన్ని పెంచుతుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదం: అల్పాహారం తీసుకోని వారికి గుండెపోటు, రక్తపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల, మీ గుండె ఆరోగ్యంగా ఉండటానికి అల్పాహారం తీసుకోవడం మర్చిపోవద్దు. టైప్ 2 డయాబెటిస్: అల్పాహారం మానేస్తే టైప్ 2 డయాబెటిస్ రిస్క్ పెరుగుతుంది. అల్పాహారం మానేయడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉండదు. ఇది డయాబెటిస్ ప్రమాదానికి దారి తీస్తుంది. పోషకాల కొరత: ఉదయం అల్పాహారం శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఉదయం అల్పాహారం తీసుకోకపోతే, మన శరీరంలో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ వంటి అవసరమైన పోషకాలు లోపించవచ్చు. ఇది అనేక వ్యాధులకు కారణం కావచ్చు.

# తరచూ రాత్రిళ్లు విపరీతంగా చెమటపడుతోందా?

రాత్రిపూట ఎక్కువగా చెమటలు పట్టడం లేదా ఆకస్మికంగా బరువు తగ్గడం వంటి సమస్యలు ఎదురైతే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిజానికి మన శరీరం ఏదైనా వ్యాధిని ముందుగానే పసిగట్టే సామర్థ్యం కలిగి ఉంటుంది. దాని గురించి ముందుగానే కొన్ని హెచ్చరికలు చేయడం ప్రారంభిస్తుంది. దాని సంకేతాలను సరైన సమయంలో అర్థం చేసుకుంటే, సమస్య నుంచి బయటపడొచ్చు. అలాంటి సంకేతం రాత్రిళ్లు చెమటలు, వేగంగా బరువు తగ్గడం. ఇలా కొన్నిసార్లు జరగడం సాధారణం. కానీ అలాంటి సమస్య తరచుగా సంభవిస్తే, మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఎందుకంటే ఇవి లింఫోమా సంకేతాలు కావచ్చు. ఇది క్యాన్సర్ రకం. వాతావరణం సాధారణంగా ఉన్నప్పుడు కూడా కొందరు రాత్రిళ్లు చెమటతో తడిసి పోయి



మేల్కొంటారు. చలి ప్రాంతాల్లో నివసించే వారిలో కూడా ఈ సమస్య రావచ్చు. విపరీతంగా రాత్రి చెమటలు రావడం అలసిపోయిన సందర్భాల్లో కూడా జరుగుతుంది. తరచూ ఇలా జరుగుతున్నట్లయితే విస్మరించడం ప్రమాదకరం. ఎందుకంటే ఇది లింఫోమా క్యాన్సర్ కావచ్చు. ఇది లింఫోసైట్లు, అంటే ఎర్ర రక్త కణాలను ప్రభావితం చేస్తుంది. మన శరీరంలో శోషరస వ్యవస్థ ఉంది. ఇందులో శోషరస కణుపులు, ప్లీహము, థైమస్, ఎముక మజ్జ ఉంటాయి. ఇక్కడ వివిధ రక్తకణాలు ఏర్పడతాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో ఈ కారకాలు చాలా ముఖ్యమైనవి. వీటికి సంబంధించిన క్యాన్సర్లలో దేనినైనా లింఫోమా అంటారు. లింఫోమా ఎందుకు సంభవిస్తుందో చెప్పడానికి ఇప్పటికీ స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే లింఫోసైట్లు అని పిలువబడే కొన్ని కణాల వల్ల ఈ క్యాన్సర్ వస్తుంది. ఇవి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లింఫోసైట్ అభివృద్ధికి సంబంధించి వివిధ దశలలో సంభవించే జన్యు మార్పుల కారణంగా ఉత్పరివర్తనలు సంభవిస్తాయి.

# సంపూర్ణ ఆరోగ్యానికి పచ్చికొబ్బరి..

కొబ్బరి చట్నీ, సాంబార్ వంటి వివిధ ఆహారాలలో పచ్చి కొబ్బరి ప్రతిరోజూ ఉపయోగిస్తుంటాం. అయితే దీనిని పచ్చిగా తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. కొబ్బరిలో విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మినరల్స్... వంటి ఆరోగ్యకరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికే కాదు అందం పోషణలో కూడా పనిచేస్తుంది. కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరం, మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. కొబ్బరిలో ఉండే విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. చర్మంపై ముడతలు, ముఖంపై మచ్చలు పోగొట్టి సూర్యకిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, వివిధ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిని తినడం వల్ల ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడం తగ్గిస్తుంది. ఇది అధిక కేలరీల తీసుకోవడం నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది.

అంటువ్యాధులు, వైరస్లు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల దృఢత్వానికి తోడ్పడతాయి. అందువల్ల దీని రెగ్యులర్ వినియోగం బోలు ఎముకల వ్యాధితో సహా ఎముక సంబంధిత రుగ్మతలను నివారిస్తుంది.

# నోని పండు తింటే.. కలిగే బోలేడు ఆరోగ్య ప్రయోజనాలు

నోని పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన అర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంతోపాటు ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణం మరియు దెబ్బతినకుండా కాపాడతాయి. వ్యాయామానికి ముందు.. నోని జ్యూస్ తాగితే శరీరానికి పుష్కలంగా శక్తి అందుతుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది, కండర కణాలు అరిగిపోకుండా కాపాడుతుంది. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. నోని పండ్లలో.. పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది హైపర్‌టెన్షన్‌ను తగ్గించడానికి, రక్తపోటును కంట్రోల్‌లో ఉంచడానికి, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవడానికి, శరీరంలోని రక్త నాళాలు, రక్త ప్రసరణను ఆరోగ్యంగా ఉంచడానికి పొటాషియం సహాయపడుతుంది.